RNI No. APTEL/2003/12253

# భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Care List Group - 1
Journal Sl. No 34 under
Arts and Humanities
Category

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Vol : 18 Issue No. 12 (3) Monthly December (3) 2021 ISSN No. : 2456-4702 Rs. : 15/-



## జ్వాలాముఖి




మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

**Vol. 18 - Issue. 12 - December (3) 2021 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-**



**EDITORIAL BOARD**

*Chief Editor*
**PITTA SANTHI**
***M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),(Ph.D).,***
**C/o. Dr. Busi Venkataswamy**
Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

**ADVISORY COMMITTEE**

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
   Dept. of Telugu,
   Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
   Dept. of Telugu,
   Sri Padmavathi Mahila University,
   Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
   Dept. of Telugu, Faculty of Arts,
   Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San).,
   M.A (Ling)., PhD.
   HOD & Research Guide, Dept. of Telugu
   PAS College, Pedanandipadu.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil
   (Computational Linguistics) (Ph.D)
   Research Scientist, Centre for Applied Linguistics
   and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Dr. Ponnama Reddy Kumari Neeraja** M.A., Ph.D.
   HOD, Dept. of Telugu,
   Govt. Degree College, Puttur, Chittor Dist.

**ASSOCIATE EDITORS**

1. **Dr.N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
   Asst. Professor,
   Dept. of Telugu & Comparative Literature,
   Sri Krishna Deva Raya University,
   Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
   HOD, Dept. of Telugu,
   Madras University,
   CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
   Asst. Professor, Dept.of Hindi,
   Moulana Azad National Urdu University,
   HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
   Board of Studies Chairman,
   Telangana University, Dichpally,
   Nizamabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
   Dept. of Telugu & O.L.,
   Acharya Nagarjuna University,
   Nagarjuna Nagar, Guntur District.
6. **Dr. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
   Associate Professor, Dept. of Telugu,
   Kakatiya University, Warangal District.
   Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Dravidian University, Kuppam, Chittor Dist.

11. **Dr. T.SATYANARAYANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept. of Telugu,
Adikavi Nannaya University,
RAJAMUNDRY, East Godavari, A.P.

12. **Mr. D.ESWARA RAO,** M.A.,
Principal,
P.A.S.College, PEDANANDIPADU-522 235,
Guntur, A.P.

13. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

14. **Dr. K. RAVI**, M.A., M.Phil,PhD.
HOD, Dept. of Telugu, C.R. Reddy College,
West Godavari District. A.P.

15. **Dr. G. Swarnalatha,** M.A., PhD.
Asst. Proffesor, Dept. of Telugu,
Govt. Women's College (A), Guntur.

16. **Dr. V. Naga Rajyalakshmi,** M.A., PhD.
Rt Principal,Govt .Degree College,
Chebrole , Guntur, A.P.

17. **Dr. Guntupalli Gowri,** M.A., PhD.
Dept. of Telugu,
Govt. College for Women, Guntur - 522 002.

18. **Dr. Kakani Sudhakar,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu,
S.S.N. College, Narasaraopet - 522 601.

19. **Dr. K. Pushpamma,** M.A., PhD.
HOD, Dept. of Telugu,
SVRM College,
Nagaram - 522 035.

20. **Dr. P. Srinivasa Rao,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Andhra University, Visakhapathan.

21. **Dr. Ch. Praveen Kumar,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Kakatiya University, Warangal.

22. **Dr. N. Rambabu,** M.A., M.Phil., PhD.
Project Senior Fellow, Dept. of Classical
Literature, Nellore.

23. **Dr. G. Sailamma,** M.A., M.Phil., PhD.
Editorial Assistat,
Centre for Publications Dravidian University,
Kuppam, Chittor Dist.

24. **Dr. M. Sangeetha Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

25. **Dr. M. Prasad,** M.A., M.A. (San)., PhD. Diploma in Maliyalam.
School Assistant (Telugu)
Govt. High School,
Rapuru, SPSR Nellore.

26. **Dr. V. Triveni**
Head & Assistant Professor,
Dept. of Telugu Studies,
Telangana University, Dichpally, Nizamabad.

27. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University, Mahabobnagar, Telangana.

**LEGALADVISER**

**Dr. A. GURAVAIAH**, ***M.A., L.L.M., PhD.,***
Principal & Research Guide, Dept., of Law, A. C. Law College, GUNTUR - 522 002, A.P.

**DTP & PRINTING**

**TENALI PRAKASH**, G.L.S. GRAPHICS, LEMALLE, Guntur. 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet,
GUNTUR - 522 002. Andhra Pradesh. Cell : 7386529274, 7989781963.
E-mail : parisodhanatelugu@gmail.com.Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph. 94 94 660 509.

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (3) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# జ్వాలాముఖి

జ్వాలాముఖి అసలు పేరు వీరవెల్లి రాఘవాచార్య. జ్వాలాముఖి మెదక్ జిల్లా ఆకారం గ్రామంలో 1938 ఏప్రియల్ 12వ తేదీన వీరవెల్లి నరసింహాచార్యులు, వెంకట లక్ష్మీనర్సమ్మ దంపతులకు జన్మించారు. వీరి విద్యాభ్యాసం హైదరాబాద్‌లోని మల్లేపల్లి, నిజాం కళాశాలలో కొనసాగించారు. నిజాం కళాశాలలో ఎల్.ఎల్.బి. పూర్తి చేశారు. హైదరాబాద్‌లోని గుప్తా సైన్స్, కామర్స్ కళాశాలలో 24 ఏళ్ళు అధ్యాపకునిగా బాధ్యతలు నిర్వర్తించి 1996 సంవత్సరంలో పదవీ విరమణ చేశారు. జ్వాలాముఖి మొదట్లో నాస్తికవాదం, తర్వాత మానవతావాదం, అనంతరం మార్క్సిస్టు ఆలోచనా విధానం వైపు మొగ్గు చూపారు.

'బాల్యానికి రక్షణ, యవ్వనానికి క్రమశిక్షణ, వార్ధక్యానికి పరిరక్షణ కల్పించగల వ్యవస్థే సోషలిస్టు సమాజం' అని విశదీకరించేవాడు. జ్వాలాముఖి విప్లవ భావాలు కలిగిన వ్యక్తి. అందుకే 1975 సంవత్సరంలో విప్లవ రచయిత సంఘంలో చేరాడు. అటు తర్వాత బయటికి వచ్చేసి జనసాహితి సంస్థలో చేరారు. విప్లవ ధోరణితోపాటు కలం అనే కత్తితో సమాజంలోని అన్యాయాల్ని ఎదిరించి పోరాడాడు. 1958 సంవత్సరంలో 'మనిషి', దీర్ఘ కవితకు గుంటూరు రచయితల సంఘం వాళ్ళు కరుణశ్రీ చేతుల మీదుగా ఉత్తమ రచయిత పురస్కారాన్ని అందుకున్నారు. వీరి ఇంతర రచనలు 'వేలాడిన మందారం (నవల), హైదరాబాద్ బాధలు, ఓటిమి తిరుగుబాటు (కవితా సంకలనం), రాంగేయ రాఘవ జీవిత చరిత్ర హిందీ నుండి తెలుగులోకి అనువదించారు. 1968-1970 మధ్య దిగంబర కవుల పేర్లతో కవితా సంపుటాలు రాశాడు. 1971 సంవత్సరంలో విరసం సభ్యుడిగా ఆంధ్రప్రదేశ్ ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ కింద నిఖిలేశ్వర్, చెరబండ రాజులతో ముషీరాబాద్ జైల్లో యాభై రోజులున్నారు.

జ్వాలాముఖి నాస్తికుడిగా, మార్క్సిస్టు మేధావిగా ప్రత్యామ్నాయ సంస్కృతిని అభివృద్ధి చేయడానికి హైదరాబాద్ వంటి నగరంలో ప్రత్యామ్నాయ సాంస్కృతిక కేంద్రం ఏర్పాటు చేయాలని దాని ఆవశ్యకతను గురించి ఉపన్యాసాల్లో చెప్తుండేవారు. జ్వాలాముఖి నాస్తిక హేతువాద కార్యక్రమాలకు వెళ్ళి నాస్తిక ఉద్యమాన్ని పొగడడం విమర్శలకి దారి తీసింది. జ్వాలాముఖిని విమర్శిస్తూ రంగనాయకమ్మ రెండు పుస్తకాలలోను వ్యాసాలు రాశారు. ఈ ఉద్యమాల్లో మార్క్సిస్టు వ్యతిరేక స్వభావం కూడా ఉందని రంగనాయకమ్మ గారి వాదన.

జ్వాలాముఖి రచనలకు గాను అనేక అవార్డులు అందుకున్నారు. ఝాన్సీ హేతువాద మెమోరియల్ అవార్డు, దాశరథి రంగాచార్య పురస్కారం, హిందీలో వేమూరి ఆంజనేయశర్మ అవార్డు మొదలగునవి. జ్వాలాముఖి స్నేహశీలి, ఆర్ద్రహృదయుడు, భోజన ప్రియుడు, ఎక్కడ అన్యాయం జరిగినా ప్రతిస్పందించే సాహితీవేత్త. అటువంటి జ్వాలాముఖి డిసెంబర్ 14, 2008 సంవత్సరంలో కాలేయవ్యాధి, గుండెపోటుతో మరణించారు.

- సంపాదకవర్గం

BHAVAVEENA
Vol. 18, Issue. 12, December (3) 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# Contents (విషయ సూచిక)


| | | |
|---|---|---|
| 1. తెలుగులో శాస్త్ర కావ్యాలు : జ్ఞాన సముపార్జన | - ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు | 5 |
| 2. పెన్నేటి పాట - సమకాలీన సామాజిక దృక్కోణం | - డా॥. డి. విజయ కుమారి | 11 |
| 3. ఛిద్రమైన జీవితాలకు ప్రతిరూపం "కాలంబు రాగానే.." | - డా॥. జరుపుల రమేష్ | 20 |
| 4. "చింతపల్లి ఉదయ జానకి లక్ష్మి రచనలు - పరిచయం - పరిశీలన" | - దారమ్ శ్రీధర్ బాబు & - డా॥. కచ్చుళ్ళ బలరామ్ | 26 |
| 5. వంగూరి హాస్య కథలు - ఆంగ్లభాషా వినియోగం | - డా॥. బి.లక్ష్మిప్రియ | 28 |
| 6. ఆచార్య సుమతీ నరేంద్ర సాహిత్యం - సమాలోచనం | - డా॥. వి. త్రివేణి | 33 |
| 7. డాక్టర్. మాలతీ చందూర్ నవలలు - స్త్రీ వ్యక్తిత్వ చిత్రణ | - సురేఖ దుగులూరు & - డా॥. వై. సుభాషిణి గారు | 43 |
| 8. తెలుగు సాహిత్యం - జంపన చంద్రశేఖరరావు | - దాములూరి స్వాతి | 49 |
| 9. శ్రీ మన్యం రమేష్ కుమార్ 'తప్పు' కథలోని కుటుంబ, మానవీయ... | - శివయ్య రాజులపాటి | 52 |
| 10. చిందు యక్షగాన (జానపద) నాటకం - చిందు యక్షగాన నాటక బృందాలు | - బాదరవేణి నాగరాజు & - డా॥. ఎ. విజయలక్ష్మి | 56 |
| 11. తెలంగాణా దళిత కథలు - దళిత జీవనం | - వాణి సునిగంటి | 65 |
| 12. మితిమీరిన భాషా - మిశ్రమం (కోడ్ మిస్కింగ్).... | - పి . ప్రకాశ్ & - దీపక్ త్రయంబక్ మోరే | 70 |
| 13. రంగనాథ రామాయణం - రాక్షస స్త్రీ మూర్తులు | - ఆది ఆంధ్ర రామాంజనేయులు | 85 |
| 14. గద్దర్ జీవితం సాహిత్య ప్రస్థానం | - మందాల భాస్కర్ | 90 |
| 15. ఆధునిక తెలుగు కవిత్వంలో మినీకవిత | - డా॥. ఎన్. అంబర్ సింగ్ | 93 |
| 16. తిరుమల గారి మణిపుష్పకం - పతాక దర్శనం | - డా॥. అంజలన్న | 96 |
| 17. తెలుగు కావ్య యుగములో అన్యదేశ్య ప్రయోగాలు | - డా॥. చింతల రాకేశ్ భవాని | 102 |
| 18. తెలుగు కథల్లో రాజకీయ జీవితం | - డా॥. శంకర్ అనంత | 105 |
| 19. ఆదివాసి ఐక్యతా చైతన్య చిత్రాలు - పాలమూరు జిల్లా కథలు | - బి. వెంకటేశ్ | 109 |
| 20. సాకిరేవు కతలు - పుస్తక సమీక్ష | - బాసాని సీతారాములు | 113 |
| 21. జ్ఞాన సృష్టిలో మాతృభాష : సాంకేతికత | - డా॥. గట్ల ప్రవీణ్ | 118 |
| 22. పాల్కురికి సోమన సాహితీ సేవ | - డా॥. ఎం. మునిరత్నం | 122 |
| 23. భద్రాచలం మన్నెం కతలు-గిరిజన జీవితం-సామాజిక స్పృహ | - డా॥. పెండ్యాల లావణ్య & - డా॥. బూసి వెంకటస్వామి | 124 |
| 24. హోసూరు తాలూకా జానపద సాహిత్యం - ఒక అధ్యయనం | - బి. విమల | 135 |
| 25. Terrain analysis of Golconda fort | - Dr. Meesala Ramakrishna | 141 |
| 26. History, Data and Flood : On 1924 Flood of Kerala | - Dr Sebastian Joseph - Meenu Jacob | 147 |
| 27. Complex Verb Groups and Tonic Prominence in Telugu | - Dr. K.Balu Naik | 158 |
| 28. Growth of education in the Hyderabad State From 1850 to 1956 | - Prof. Aravind Kumar | 162 |
| 29. हिन्दी कहानी में आधुनिक स्वर | - डा. शीला. टि. नायर | 175 |

# ఛిద్రమైన జీవితాలకు ప్రతిరూపం “కాలంబు రాగానే..”

- డా॥. జరుపుల రమేష్, హెడ్ & అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం,
ఎస్.ఆర్. & బి.జి.యన్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) ఖమ్మం.

“In my opinion two things are infinite one is universe and the second one is human stupidity. Doubtful in the case of universe but not about human stupidity” అని ప్రముఖ సైంటిస్ట్ అల్బర్ట్ ఐన్‌స్టీన్ ఒక సందర్భంలో తన అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు.

మానవ జీవితానికి అవివేకం అజ్ఞానానికి మారుపేరు. చరిత్రలో అన్ని దశలలో ఈ అజ్ఞానం వెర్రితలలు వేసిన సందర్భంలో వివేక వంతులు, విజ్ఞానులు అనేక పోరాట రూపాల్లో చేసిన ప్రయత్నాలు, కొన్ని సందర్భాలలో శతాబ్దాలు, మరికొన్ని సందర్భాలలో దశాబ్దాల సమయం పట్టింది.

ప్రపంచీకరణ ప్రభావంతో సంకెళ్ళు తెంచుకొని వినీలాకాశంలో భావప్రసారాలు విస్తరించుకొంటున్న తరుణంలో జీవితం వెయ్యేళ్ళు వెనక్కి చూసుకోవలసిన అవసరాన్ని ఈ నాటి కాలపు మనుషులు కల్పిస్తున్నారు. మనిషి సాటి మనిషితో మాట్లాడే కాలం పోయి హత్య చేసే కాలం దాపురించింది. మానవత్వం మంటకలిసిపోయింది. “మనిషి పుట్టినప్పటి నుండీ దాడులూ చంపుకోవడాలే వేల సంవత్సరాల మానవజాతి చరిత్రలో రక్తసిక్తంగా లిఖించబడింది. మనిషి పుట్టింది ఎంత నిజమో మనిషిగా ఇంకా ఏర్పడలేదనేదీ అంతే నిజం” అంటూ అనిశెట్టి రజిత ‘కాలంబు రాగానే..’ ముందుమాటలో పేర్కొన్నారు. నిజానికి మనిషికి సంఘంతో అవినావభావ సంబంధం ఉండాలి. మానవుడు అనాగరికం నుండి నాగరికంలోకి అడుగుపెట్టానని ప్రకటించాడు. ఎన్నో యుద్ధాలు చేశాడు. ఎన్నో ప్రయోగాలు చేశాడు. చంద్రమండలం పై అడుగు పెట్టాడు. విశ్వానికి తెలియని రహస్యాలనే కనిపెట్టానని ఆనందపడ్డాడు. మనిషి ఆహారం లేకుండా మందులతో బతుకొచ్చు అన్నారు. మనిషి దేవుడ్ని శాసించే శాసనాధికారం కావాలన్నాడు. ఒక మీటతో ప్రపంచనంతా తన ఆధీనంలోకి తెచ్చానన్నాడు. సృష్టికి తానే మూలం అన్నాడు.

కానీ, ఏమీ మారింది, అనాగరికం నుండి నాగరికంలోకి వస్తే ‘నాగరికత’ మారలేదు. ‘సంఘజీవి’ అని అంటుంటే కాలం తనలో తాను నవ్వుకోవడం మారలేదు. సృష్టికి తానే మూలం అంటుంటే ‘పంచభూతాలు’ నవ్వడం మారలేదు. నిచ్చెన మెట్ల సమాజంలో అందరూ సమానులే అంటుంటే పెదవాడి పెదవి నవ్వడం మారలేదు. రాజ్యాధికారం వికేంద్రికరణ అంటే ‘పసివాడి’ నవ్వు మారలేదు. ఏమీ మారింది, భ్రూణ హత్యలు మారలేదు. లైంగిక దోపిడి మారలేదు. అధికారంతో నిజాలను దాచడం మారలేదు. ప్రియాంక, భూమికల నిజాలను దాచిన ఖాకీ పనితీరు మారలేదు. నిజాలను దాచిపెట్టి, అబద్ధాన్నే ‘నిజం’ అని ప్రకటించండం మారలేదు. పైవన్నీ నిజాలు కావు, అబద్ధాలని నిరూపించిన కవితా సంకలనమే “కాలంబు రాగానే..” బ్రిటన్ కవి లిట్టన్ స్టాచీ అన్నట్టు “మంచి జీవితం జీవించడం ఎంత కష్టమో, మంచి జీవిత చరిత్ర రాయడం కూడా అంతే కష్టం” అనే మాటకు సమాధానమే ఈ కవితా సంకలనం.

## కవిత సంకలన నేపథ్యం :

ఈ కవిత సంకలనాన్ని డిశెంబర్ 03 తారీఖు నాడు వరంగల్ ఆర్ట్స్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సంకలనంలో 35 కవితలు, నాలుగు ముందుమాటలు ఉన్నాయి. ఈ కవితలన్నీ కూడా భూమిక, ప్రియాంకల జీవిత చిత్రణ లోగిల్లోనే చిత్రింపబడింది. భూమిక, ప్రియాంకలు మూడు చెక్కలపల్లి ఆశ్రమ పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువు

కుంటున్నారు. ఇరువురు ఒకరోజు ఇంటిదగ్గర నుండి పాఠశాలకు రావడం ఆలస్యమైతే మార్టిన్ వారిని పాఠశాల లోకి రానీయకపోవడంతో తిరిగి ఇంటికి వెలుతుండగా నవంబర్ 24న దారిలో వారిద్దరు అదృశ్యమయ్యారు. పర్వతగిరి పోలీసు పరిధిలో మిస్సింగ్ కేసు నమోదు అయింది. సరిగ్గా నెల రోజుల్లో డిశెంబర్ 27 న ఖాదర్‌పేట గుట్ట పై భూమిక, ప్రియాంకల శవాలు బడటపడ్డాయి. ఆ కోణంతో ఈ కవితా సంకలనం బంజారా రచయితల సంఘం ఆధ్వర్యంలో రావడం జరిగింది.

**'కాలంబు రాగానే..' కవితలు - సామాజిక విశ్లేషణ:**

"ఒక్క నెత్తుటి చుక్క కూడా నేల రాలకుండా సమాజంలో విప్లవాత్మక మార్పులు తేగలిగే శక్తి ఒక్క ప్రజాస్వామ్య వ్యవస్థకు మాత్రమే ఉంది అంటారు ఆధునిక భారతదేశ నిర్మాతల్లో ఒకరైన డా.బి.ఆర్. అంబేద్కర్. అది ఆయన స్వప్నం కూడా. భిన్న జాతులు, తెగలు, మతాలూ కులాలు, సంస్కృతులు వాటి ప్రాతిపదికన ఏర్పడ్డ అసమానతల దొంతరలతో ఉన్న భారతీయ సమాజానికి ప్రజాస్వామ్యం ఒక్కటే శరణ్యమని ఆయన గట్టిగా భావించారు. ఆ మేరకు ఆయన నేతృత్వంలో రూపొందిన రాజ్యాంగంలో అనేక రక్షణలను పొందుపరిచారు. కానీ గడిచిన అరవై ఏళ్ళలో మన పాలకుల ప్రజాస్వామ్యానికి విలువలేకుండా రాజ్యాంగం పట్ల గౌరవం లేకుండా చేసారు. ఇప్పుడు ఆ స్వప్నం ధ్వంసమైపోయింది. ఇవాళ ప్రజలు ఆ ప్రజాస్వామ్య విలువలను కాపాడడం కోసం రాజ్యాంగాన్ని రక్షించు కోవడం కోసం నెత్తురోడి పోరాడవలసి వస్తోంది. ప్రజలకు ధర్మకర్తగా ఉండవలసిన ప్రభుత్వం మీద ప్రాణాలకు తెగించి పోరాడవలసి వస్తోంది. అదీ ఇప్పటి విషాదం" అని మలుపు సంపాదకవర్గం భావించింది. కాలంబు రాగానే.. పుస్తకాన్ని చదువుతున్నప్పుడు పై అంశాలనే వాస్తవ కోణంలో చిత్రీకరించినట్టు తెలుస్తోంది.

"ఆధునిక విజ్ఞాన శాస్త్రం, అన్ని రంగాల్లోనూ శాఖోప శాఖలుగా విస్తరించి అంతులేని సంపదను సృష్టిస్తున్న ప్పటికీ, ఈ నాటి శ్రమకు ప్రతిరూపాలైన రైతులు, కార్మికులు, గిరిజనులు ఇంకా తమ కనీస జీవితావసరాల కోసం వెదుకులాడుతూనే ఉన్నారు. తిరగబడుతున్న శ్రమజీవి అణచబడుతూనే ఉన్నాడు. ఒకప్పుడు బానిస గానూ, అర్ధబానిసగానూ, కూలీగానూ, కార్మికునిగానూ, వివిధ వృత్తులలో ఉన్నప్పటికీ అనేక విధాలుగా అణచబడ్డాడని" అక్కినేని చంద్రరావు అభిప్రాయపడ్డాడు.

ఇందులో ఒక్కొక్క కవి రాసిన కవితలు మనసును సుదూరం ప్రాంతంలో తీసుకొని భూమిక, ప్రియాంకలను చూసిన బాధను, హత్యచేయబడ్డారనే నిజాలను ప్రతీకాత్మకంగా చిత్రీకరించారు.

శ్రీనివాస్ రాసిన "ఇంకొందరు తండా పువ్వులు" కవితలో

"తండంటే,
దట్టమైన ప్రేమ పొదల గుంపు
కాకి ప్రేమల జాడ, తండంటే
తండంటే తంగేడు పూలనవ్వు!"
(కాలంబు రాగానే..పుట:26)

అంటూ తండా నిజాయితీని, సామాజిక వాస్తావన్ని చిత్రీకరించాడు. ప్రపంచంలో 'పువ్వు'ను పూజించే దేశం, రాష్ట్రం తెలంగాణం అయితే, మొలకలను పూజించేది 'బంజారులే'. ఇలానే..

"తండాలో
తలదూర్చాక
రాజ్యం టంకశాలలో కురిసే
పైసల వర్షానికి
ఆమె...సరుకే!
అంగాంగం అలకరించి, అంగట్లో ఊరించే,
దిగుమతి సంస్కృతి లైంగిక వస్తువే!...
మగాళ్ళు అంతరిస్తున్నారు
మృగాళ్ళు విస్తరిస్తున్నారు" అంటూనే
అదృష్టవశాత్తు, అమ్మకడుపులోంచి

అవని చేతిలో పడితే, ఆపపిల్లలకు
నాన్నకలకు సంధి కుదిరితే, గుడ్లమ్మ
కూనల, చెత్తకుండి కలచెదిరి పోతుంది'' అనే సామాజిక వాస్తవాన్ని తెలియజేశాడు.

కారల్‌మార్క్స్ "మానవుల అస్తిత్వాన్ని నిర్ణయించేది వాళ్ళ చైతన్యం కాదు సరికదా, వాళ్ళ సాంఘిక అస్తిత్వమే వాళ్ళ చైతన్యాన్ని నిర్ణయిస్తుంది'' అన్నారు. కాని మానవుడు అధికారం బలంతో జంతువు కన్న బహిర్గతంగా మారాడు. దానిని ఆపడానికి ఉన్న అధికారం కండ్లకు గంతులు కట్టుకుందనే వాస్తవాన్ని శ్రీనివాస్ పై కవిత ద్వారా సమాజాన్ని హెచ్చరించారు.

ప్రజాస్వామ్య భావాలు అభివృద్ధి చెందిన తర్వాత కుల రహిత సమాజాన్ని ప్రజలు కలగన్నారు. విద్య, విజ్ఞానాలు అభివృద్ధి చెందిన తర్వాత కులం మతం వాటి స్వభావాలు తగ్గుముఖం పట్టాలి. కానీ, మనదేశంలో ఇందుకు భిన్నంగా కులం, మతం, తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ వస్తున్నాయే తప్ప, అది అంతరించలేదు. అది మారనంత కాలం భూమిక, ప్రియాంకల లాంటి పసిమొగ్గలకు జరిగిన హత్యలు, లైంగిక దోపిడిలో మార్పు రాదు.

మహాత్మాగాంధీ గారు 'భారత స్త్రీ ఎప్పుడైతే ఒంటరిగా అర్ధరాత్రి తిరుగుతుందో అప్పుడే దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్టు' అని అన్నారు. కానీ నేడు మనదేశంలో ఏమీ మారలేదు. పై మాటలు చెప్పుకునేడానికి మాత్రమే వాడుతున్నాము తప్ప, ఆచరణలో, ఆలోచనలో వాటిని స్వీకరించడంలేదు. వ్యక్తి చూసే తీరు మారలేదు.

" వేగంగా మార్పులు జరుగుతున్న కాలం ఇది. కాని స్త్రీలు ఎదుర్కొంటున్న వివక్ష ఒత్తిడిలో మాత్రం మార్పు లేదు. ఇప్పటివరకు ఎంతమంది అభ్యుదయ వాదులు స్త్రీవాదులు గొంతెత్తి అరిచినా ఆకాశంలో సగమై నినదించినా ఆధిపత్య భావజాలాలు కొత్తకొత్త ముసుగుల్లో స్త్రీలను వంచనకు, పీడనకు దోపిడికి గురిచేస్తూనే ఉన్నాయి. జీవన వ్యయం, వేగం పెరిగిన కార్పొరేట్ ప్రపంచంలో స్త్రీ కెరీర్ పోరాటం చేస్తూనే కుటుంబ బాధ్యతలు మోస్తూ చాకిరీచేసే మామూలు గృహిణిగా ద్విపాత్రలు మరింత కష్టంతో పోషిస్తుంది. ఈక్రమంలో జీవితం యాంత్రికమై శూన్యంలో పోరాటమై మనసంతా అస్తిత్వవేదనామయమై ఎన్నో రాహిత్యాల మధ్య స్త్రీ మునిగిపోతున్నదని'' డా. ఎస్.రఘు గారి అభిప్రాయ పడ్డారు.

ఈ సమాజంలో 'సామ్రాజ్యవాదుల దుష్టవాస్తాలు పడనిచోటు లేనట్లే' అనే భావనలో కిరణ్ నాయక్ రాసిన "తల్లి మనసు'' కవితలో చెప్పాడు. కవితలో "అదే రోజు సాయంత్రం / తల్లి కోడితో రావలసిన కోడిపిల్ల మాయ మయ్యిందంటూ" వాస్తావాన్ని చిత్రించాడు. నిజ జీవితంలో కోడిపిల్ల రాకపోతే తల్లి ఎంత వేతుకులాట చేస్తుందో, అవతలి వైపు ఏ క్రూరమృగం ఉన్నా, ప్రాణాలను తెగించి ఎంత పోరాటం చేస్తుందో మనకు తెలిసిందే. కానీ "హంతకుల్ని తన రెక్కల్లో పొదపుకుని కాపాడిన రాజ్యం విలాసాల్లో మునిగింది'' అన్నప్పుడు అధికారం, డబ్బులు లేని మనం ఏమీ చేయగలం అనే ప్రతీకను వ్యక్తం చేశారు.

నిజ జీవితంలో ప్రతి వ్యక్తి / వ్యక్తులు మనుషుల కంటే జంతువులను, లేదా కుక్కలను ప్రేమిస్తుంటారు. మనిషి అవసరాన్ని బట్టి అవకాశాన్ని బట్టి మారుతుంటారు. కానీ వాటికి పెంచిన విశ్వాసం ఉంటుంది. దాన్ని కవి ఈ కవితలో కండ్లకు కట్టినట్టు చూపించారు.

"ఆడబిడ్డల ఆచూకి కనిపెట్టని
నీతి లేని ఖాకీ కుక్క....
ఖాకీ ఎంత నీతి గల్లదో అని
నీతి గల్ల ఊర కుక్క..'' అని చెప్పారు.

ఈ కవితలో అంతర్నిగూడంగా దాగివున్న వాస్తవాన్ని చిత్రించారు. సమాజంలో సామన్య వ్యక్తి నుండి ధన వంతుడి వరకు పోలీసులను రక్షణగా భావిస్తుంటారు. జీవితంలో ఇదే జరుగుతూ వచ్చింది.జరుగుతుంది. కానీ ఈ కవిత సంకలంలో మాత్రం ఖాకీ కుక్క కన్న ఊర కుక్క ఎంతో నయం అని విశదీకరించారు.

డా. రాజారాం రాసిన ' యాగం మొదలైంది' కవితలో...

" ఇవ్వాళ ఎవరినోల చూసిన/ హత్యచేయబడ్డ మీ పేర్లే/ పత్రికలలో/ మీ హత్యల కథనాలే/ మాట్లాడే వాళ్ళు మాట్లాడుతున్నారు....అంటూనే

"ఇద్దరి హత్యలను / నలుగురి బాధను / నాలుగు కోట్ల మంది/ తమవి అనుకోవాలంటే ఎట్లా/ హత్య చేయబడ్డ వాళ్ళు / తమ కులం వాళ్ళు / తమ జాతి వాళ్ళు / తమ మతం వాళ్ళు / కారు కదా? ! / మనవాళ్ళైతే కాని / మన హృదయాలకు / స్పందనలు రావు/ అంతగా ఎదిగిందీ సమాజం" (పుట: 50) అంటూ మరొక్క నూతన సమసమాజాన్ని కోరుకుంటూన్నారని ఈ కవితలో తెలియజేశాడు.

బూరం అభినవ్ "పోరు ప్రతీకలు" లో

"దోపిడి వర్గ ప్రతినిధి / 'మనోడు' కాలేడనీ /నిబద్ధత లేని నాయకులు /యుద్ధంలో నిలువలేరనీ / సామాజిక స్పృహలేని / వర్గపోరు దొంగల పక్షమేననీ/రాజీలేని ప్రజా పోరుకు / సిద్ధాంత భూమికలయినాయి

షీటీంలు, నిర్భయ చట్టాలు/కలిగినోడి చుట్టాలనీ / పెద్ద.. మంత్రులు, పెద్దపెద్ద సార్లు / పెద్ది రెడ్లను తాకలేరనీ / తెలంగాణ దొరతనాన్ని / పరిచయం చేసే ప్రతీకలయినాయి/ హంతకులు అధికార పక్షమయితే/ పోలీసులు హంతకుల పక్షమనీ/ ప్రజాపక్షం కరువైన చోట/ దళారులు దొరల పక్షమనీ/ఉద్యమ వెలితిని తీర్చే

వెలుగురేఖల రాక కోసం/ఎదురుచూసే... సందర్భ మైనాయి" (పుట:53)

ప్రపంచంలోని పేదరికమంతా ఆడవాళ్ళ బతుకుల్లోనే చూడవచ్చు. ఆ నిర్భాగ్యతను ఏమని నిర్వచించాలో తెలయదు. సమాజంలో జరిగే అత్యాచారాలకకు బలికాబడే సమూనాలూ స్త్రీలే. దీన్ని ఏ విధంగా నిర్మూలించాలో తెలియదు. విష కీటకాల నడుమ పాముల బుసబుసల్తో కాట్లేసి చుట్టుకొని మింగేస్తుంటే హాహాకారాలు ఆర్తనాదాలతో అంతరించిపోతున్న సగం మానవజాతి అవశేషాలూ... కాలిపోతున్న ఉద్యానవనాలూ ఆడవాళ్ళే.

జైసింగ్ రాథోడ్ రాసిన 'పద్నాల్గేండ్ల స్వప్నాలు' ఖాదర్ పేట గుట్ట / గుండె పగిలిందా/ పర్వతగిరి మేఘాలకు / చిల్లులు పడ్డాయా/ ప్రకృతి బోరున విలపిస్తుంది/ దు:ఖం ప్రవహిస్తుంది/ పద్నాల్గేండ్ల స్వప్నాలను/ కళ్ళారా చూడాలని ఆశపడ్డ భవిషత్తును/ చెల్లా చెదురు చేసింది ఎవరు" (పుట: 58)

బాదావత్ రాజు "ఇట్లు మీ భూమికా, ప్రియాంకలు" కవితలో " ఓ! మానవ సమాజమా / నిరంతర కాల ప్రవాహంలో జరిగిన / అత్యాచార హత్యల లిస్టులో / మా సంఖ్య ఎంత? / చరిత్రలో ఎందరో తల్లులు / అక్కా చెల్లెల్ల లాగే / అఘాయిత్యాలకు గురికాబడ్డ / శరీరాలు / మావికాదు / స్త్రీ జాతివి / పురుష జాతిని కన్నవాళ్ళవి / బాధ ఇప్పుడు / మాది కాదు / కాలం రెండుగా / చీలిపోవాలి / భూమిక ప్రియాంకల / ముందు / ఆ తరువాత...అని ఈ సమాజాన్నికి కొన్ని సవాళ్ళను ముందుంచాడు.

అన్వర్ " ఒక కుక్క - పలు రాజకీయాలు"లో "ఎంతైనా కుక్కలు కుక్కలే/ నాయకులు నాయకులే / భూమిక ప్రియాంకలు అన్యాయంగా బలైన సమ్మక్క - సారక్కలు" అంటూ మానవుడికి పశుపక్ష్యాదులకు తేడాను చూపించాడు. సహజంగా పశుపక్ష్యాదులు వాటి పిల్లలను, తమ జాతి పిల్లలను ప్రేమగా చూసుకుంటాయి. కానీ ప్రపంచీకరణ సమాజలో మానవుడు ఆ విషయాన్నే ఎక్కడ మరుగున పడేశాడు.

సంజీవ్‌దేవ్ "ఏమి నేర్చుకొన్నాడు మనిషి? పుట్టేంత వరకు తల్లిగర్భంలో అధోచేతనావస్థలో ఉండటం నేర్చుకొన్నాడు. ఇంకేమి నేర్చుకొన్నాడు? పుట్టిన తరువాత మరణించేదాకా బ్రతికివుండటం నేర్చుకొన్నాడు. బ్రతకటం అయిన తరువాత చచ్చిపోవటం నేర్చుకొన్నాడు. వీటన్నిటినీ మనిషి మాత్రమే నేర్చుకోలేదు. మనిషి కానట్టి ఇతర జీవులు కూడ నేర్చుకున్నాయి" అని అభిప్రాయపడ్డాడు.

మానవ జీవన గమనంలో సుఖదు:ఖాలు, బంధాను బంధాలు, మమతానురాగాలు కేవలం మానవులకీ, మానవుల మధ్యేకాదు, మానవేతరమైన పశుపక్ష్యాదులతో పాటు, అనేకాంశాల పై వాటిని పెంచుకుంటారు. అవన్నీ తన వెంటరావని తెలిసినా, అవన్నీ తమవేననే తపన పడుతుంటారు. వాటిని మనం సొంతం చేసుకోవాలను కున్నా వాటి గమ్యాల్ని అవి చేరుకుంటాయి. చివరికి మళ్ళీ మానవులు ఒంటరిగానే అన్నింటిని వదిలేసి పోవలిందే. కానీ ఈ కాలంలో మానవుడు జంతువుల కంటే అథమంగా ప్రవర్తిస్తున్నారే భావాన్నీ ఈ కవులు వ్యక్తం చేస్తున్నారు.

జోద కోబల్ " కృతజ్ఞున్ని" "అరాచక రాజ్యంలో / ప్రతీది పోరాటమైన చోట/ నన్ను రణరంగంలో / నిలబెట్టి నందుకు / మీకు కృతజ్ఞున్ని" అని అడిగే ప్రశ్నే సమాజానికి వదలిన వైనం కనిపిస్తుంది.

వరవరరావు "నేను చెప్తూనే ఉంటాను..." కవితలో " మరేం లేదు/ ఏ రాజుకూ రాజ్యానికీ కాదు/ మా ప్రాణానికి మేం పౌరులమని గుర్తించాం/ మృత్యువు తథ్యమని తెలిసి ధిక్కారం నేర్చుకున్నాం/ కష్టం చేస్తాం ఆల్చిప్పల్ని కత్తిరిస్తాం/ ప్రతి ముక్కా ఒక భాగం కాదు/ పరిపూర్ణ మౌక్తికమవు తుంది/ పరాన్నభుక్కులం కాని మేం/ యమునికైనా ఎందుకు భయపడాలి" (వరవరరావు కవిత్వం. 2. పుట : 582) 1990 నాటి కాలం నాడే ఇప్పుడు జరుగుతున్న సంఘటనలను చిత్రింకరించాడు.

వరవరరావు " ఆ ఇద్దరూ" లో " నేనివ్వాళ/ ఈ ఇద్దరు బాలికలను/ ఒకరు భూమి, ఒకరు ఆకాశం అని అంటాను/ భూమి మీద పోరాటంలో/ ఆకాశన్నంటే స్వప్నాల్లో / ఈ భూమికలను ఆవిష్కరించుకుంటాను/ ఈ ప్రియాంక చంద్రవంకలను కాపాడుకుంటాను/ అదృశ్యమైన బాలికల పుర్రెనూ/ రక్తమోడుతున్న చెయ్యినీ/ ఊహగా శ్రమగా మలచుకొని/ అత్యాచాల హత్యాచార/ నేరవ్యవస్థను బోనులో నిలబెడతాను/ చిదిమేయబడిన ఆ బాలికల/ భవిష్యత్ స్వప్నాల/ సాక్షిగా ఈ రాజ్యాన్ని/ శిక్షిస్తాను/ అప్పుడు ఈ భూమి ప్రియమైన ఒడి/ నూతన మానవ శిశువు రూపొందే / భూమిక అవుతుంది" (పుట:97) అని అంటాడు. ఈ కవితలో రానున్న తరాన్ని, వారు చేయాల్సిన గొప్ప పనులను, ఆలోచలను ప్రశ్నలుగా కవి ఈ కవితలో చిత్రించాడు.

మన కార్మికులు, కర్షకులు, చేతివృత్తిదారుల కష్టం వల్లే మనదేశం ఈనాడు ఉన్నత స్థితికి చేరుకుంది. దేశంలోని ప్రతి పౌరుడి భాగస్వామ్యం ఉండేలా మనం నవీన భారతాన్ని నిర్మిస్తున్నాం. శాంతి విలసిల్లే వాతా వరణంలో ప్రతీ పౌరుడు ఆత్మగౌరవంతో హుందాగా నివ సించే వనరులు పుష్కలంగా ఉండే దేశాన్ని మనం రూపొందిస్తున్నాం. ప్రజాస్వామ్య పద్ధతుల్లో అన్ని సమస్య లకు పరిష్కారం చూపించే భారతావనిని తయారు చేస్తున్నాం. ప్రతీ పౌరుడికి ప్రాథమిక హక్కులు అందే దేశ నిర్మాణం జరుగుతోందని మనం ప్రకటించుకుట్టున్న తరుణంలో ఇలాంటి సంఘటనలు జరగడం బానిసత్వ విధానాన్ని తెలియజేస్తుంది.

ఈ తరంలో జరుగుతున్న స్త్రీల పై దాడిని చూస్తే మనం ఏ సమాజంలో బతుకుతున్నామో అనే ప్రశ్న ఎదురౌతుంది. మారుతున్న సమాజంలో మారడం, అభివృద్ధి చెందుతన్న దేశంలో చెందడం ఏ కోవకు వస్తాయో ఆలోచించాల్సిన బాధ్యత మనందరి పై ఉం దని ఈ కవితలు పుస్తకం తెలియజేస్తుంది. ఇప్పటి వరకు హంతుకులనే పట్టుకోని సమాజాన్ని చూసి గర్వపడాలా! సిగ్గుపడాలా! తెలియడం లేదు.

జీవన పోరాటంలో నలిగిపోతున్న మేథోసంపద, పోరాట మార్గాన్ని మార్చుకోవాలి. రాజ్యహింసకు హింస ప్రతిరూపం కాకూడదు. ప్రజలు సమాయత్తంగా ఉంటే పోరాటం ఏ రూపమయినా ధరిస్తుంది. కాని ఆత్యంత ఆధునిక ప్రపంచంలో, ప్రజా నిరసన ప్రజాస్వామ్య పద్ధతి వరకే పరిమితమవుతున్నది. వర్తమాన ప్రపంచ అనుభవం ఇదే చెబుతోందని ఈ నాటి తరం మేథవులు ఆలోచిస్తు న్నారు.

దోపిడీ వ్యవస్థను కాపాడటానికి పెట్టుబడిదారీ రాజ్య వ్యవస్థ, తన ఆయుధాలను ప్రయోగిస్తూనే ఉంటుంది. గతంలో ఇదే జరిగిందని" అక్కినేని రామచంద్రరావు అభిప్రాయపడ్డాడు. ఇప్పుడు హంతుకులనే కాపాడటానికి రాజ్యమే తన బలగాన్ని ప్రయోగిస్తుందని ఈ పుస్తకం చెబుతోంది. "ఒక దేశ ప్రజల లేదా, సాంస్కృతిక తెగల లేదా, జాతి, మత సమూహాలను మొత్తంగా గాని, పాక్షికంగా గాని నిర్మూలించే ఉద్దేశంతో పాల్పడిన ఏమైనా ఈ కింది చర్యలు జాతి హననం కిందికొస్తాయిని" అరుంధతీ రాయ్ అభిప్రాయపడ్డారు.

"ఇంతేనా ఈ వ్యవస్థకున్న బాధ్యతాతనం/ మహిళకేమి జరిగినా అది వారి పాపకర్మ ఫలమేనా?/ ఇదేనా ఈ జాతి సంస్కృతిలో దాగి ఉన్న గొప్పగుణం/ స్త్రీమూర్తుల చిత్రాలకు పూజలు, భజన బాకాలు/ నిజజీవితంలో మగువలది నిత్య మృగాల్లతో పోరు యాతనలు/ నీలి చిత్రాలకు సరుకైన/ ముదితల ఆక్రందనలు/ అర్ధనగ్న అంగాంగ ప్రదర్శనలు/ బహిరంగ కోలాహలపు వేడుకలు/ అక్కరకు రాని/ ఆడవాళ్ళ రక్షణ చట్టాలు" అంటూ దాసరి సంజీవ్ కుమార్ తన ఆవేదనను వ్యక్తం చేస్తాడు. కొన్ని సందర్భాల్లో మన చట్టాలు ఉన్నాయా! ఇంకా మనం రాచరిక వ్యవస్థలో ఉన్నామా! ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నమో! అర్థం కాని స్థితిని ఈ కవిత చిత్రించింది.

అందుకే భూమిక, ప్రియాంకల హత్యలకు కారకు లెవరు అని అనుకున్నప్పుడు ఈ సమాజం సమాధానాన్ని పదేపదే వెతుకుట్టుంది. అట్టి స్థితి నుండి బయడ పడాల్సిన అవసరాన్ని ఈ కవితల పుస్తకం తెలియజేస్తుంది. జయధీర్ తిరుమలరావు " బహిరంగంగా కేసును మార్చివేసిన యంత్రాంగం/ ఇప్పటికీ రహస్యం వీడలేదు. అది సజావుగా దాయబడుతుంది/ బహిరంగంగా చర్చించ బడుతుంది/ వారి మరణం వెనుక రహస్యం తొలగిపోయే దెప్పుడు/ మనమేమైనా చేస్తామా?" అని అభిప్రాయ పడ్డారు. మనమేమైనా చేస్తామా! అనే మాటలు ప్రతి పౌరుడ్ని ఆలోచించేలాగా చేసింది. కాబట్టి ఆ పసి ప్రాణాలకు జరిగిన అన్యాయాన్ని ఎదిరించాలనో, పోరాడాలనో వారి కుటుంబం కోరుకోవడం లేదని ఈ పుస్తక ముందుమాటలో చెప్పారు. హంతకులెవరని తెలిస్తే గిరిజన సమాజం ఎలా ఉండాలో నెర్చుకుంటుందనే దోరణిని కోరుకుంటుంది.

"సామాజిక దొంతరలను తొలగించి/ సమతను కాంక్షించేవారు/ సమర శంఖం పూరించారు/ క్రొత్తగా ఎర్పడ్డ తెలంగాణాలో / న్యాయం అంగడి సరుకయ్యింది/ అర్థాంతరముగా నిష్క్రమించిన మీ జీవితం / ఈ సమాజానికి గుణపాఠం కావాలని" కిషన్ కవితతో నేను ఈ వ్యాసాన్ని ముగిస్తున్నాను.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. అరుంధతీ రాయ్. 2011. ధ్వంసమైన స్వప్నం. మలుపు ప్రచురణలు.
2. చంద్రరావు, అక్కినేని. 2017. మార్క్సిజం మార్గం2. శ్రీశ్రీ పింటర్స్. విజయవాడ.
3. డా. రఘు, ఎస్. 2017. సమన్వయం (సాహిత్య వ్యాసాలు). మనస్వి ప్రచురణలు: హైదరాబాదు.
4. డా. రమేష్, జరుపుల.2018. తెలుగు నవల - గిరిజన జీవిత చిత్రణ. ఆదిత్య ప్రచురణలు : ఖమ్మం.
5. డా. రాజారాం,జె. 2017. కాలంబు రాగానే...బంజారా రచయితల సంఘం. తెలంగాణా రాష్ట్రం.
6. వరవరరావు. 2017. వరవరరావు కవిత్వం2. స్వేచ్ఛా సాహితి. హైదరాబాదు.
7. శాస్త్రి,వి.ఎన్.వి.కె. 2018. ఆదివాసీ ఆత్మగానం. నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్, హైదరాబాదు.